**సెప్టెంబర్ 26, 2018**

**డా. బాబా సాహెబ్ అంబేడ్కర్ నగర సహకార బ్యాంకు లిమిటెడ్, నాగపూర్ –**

**జరిమానా విధింపు**

బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949 (సహకార సంఘాలకు వర్తించేది) సెక్షన్ 46(4) తో కలిపి, సెక్షన్ 47A(1)(c) లోని అధికారాలను వినియోగించుకొని, సెక్షన్ 20, బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949 (సహకార సంఘాలకు వర్తించే విధంగా) క్రింద పేర్కొనబడిన సంచాలకులకు సంబంధించిన ఋణాలు ఇవ్వడంలో భారతీయ రిజర్వు బ్యాంకు యొక్క నిర్దేశాలు/మార్గదర్శకాలు మరియు కార్యాచరణ సూచనలు ఉల్లంఘించినందుకు, కె వై సి /ఎ ఎం ఎల్ మార్గదర్శకాలు, మైగ్రేషన్ ఆడిట్ చెయ్యకపోవడం మరియు ఇన్స్పెక్షన్ నివేదికకు సంతృప్తికరమైన అనుపాలన నివేదికను సమర్పించక పోవటం విషయాల్లో ఉల్లంఘనకు, బాబా సాహెబ్ అంబేడ్కర్ నగర సహకార బ్యాంకు లిమిటెడ్, నాగపూర్ పై, భారతీయ రిజర్వు బ్యాంకు ₹ 3,00,000/- (మూడు లక్షల రూపాయలు మాత్రమే) జరిమానా విధించింది.

భారతీయ రిజర్వు బ్యాంకు జారీచేసిన రెండు షో-కాజ్ నోటీసులకు ప్రతిస్పందనగా ఒక షో-కాజ్ నోటీసుకు బ్యాంక్ లిఖితపూర్వక సమాధానాన్ని సమర్పించింది. కేసులోని వాస్తవాలను మరియు బ్యాంక్ ప్రత్యుత్తరం పరిశీలించిన తరువాత, ఈ విషయంలో బ్యాంకు యొక్క ఉల్లంఘన వాస్తవమని మరియు జరిమానా విధించదగినదిగా భారతీయ రిజర్వు బ్యాంకు నిర్ధారణకు వచ్చింది.

**అజిత్ ప్రసాద్**

అసిస్టెంట్ అడ్వైజర్

**పత్రికా ప్రకటన సంఖ్య : 2018-2019/710**